క్లుప్తంగా

నేడు చేనేత సదస్సు

సూళ్లూరుపేట:పట్టణంలోని రవీంద్రభారతి స్కూల్‌లో నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు చేనేత కార్మికుల సదస్సుతో పాటు వీవర్స్ ఫెడరేషన్ కమిటీ ఎన్నికపై చర్చ జరిపేందుకు సమావేశాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మోదుగుల పార్థసారథి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా వేదికవద్దకు చేరుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి చేనేత కార్మికుడు సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

కండలేరులో 11.128 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం 11.128 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 300 క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 235 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కులగణన పక్కాగా నిర్వహించాలి

సైదాపురం: ఈనెల 27వతేదీ నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు జరిగే కుల గణన సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆదేశించారు. చీకవోలు గ్రామ సచివాలయంలో శనివారం కులగణన సర్వేపై సచివాలయం సిబ్బందితో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న శివకుమార్

గూడూరురూరల్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి సమీపంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం బ్రాహ్మణ భవనం అదనపు గదులను లాయర్ పత్రిక సంపాదకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పలువురు దాతలను సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గూడూరు ఉపాధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులందరూ ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు, పురుషోత్తం, వెంకటసుబ్బయ్య, ఎస్ఎల్ఎన్‌స్వామి, లలిత పాల్గొన్నారు.

వర్షాధార పంటలే సాగు చేసుకోవాలి


సమీక్షిస్తున్న వ్యవసాయాధికారి

కలువాయి: సోమశిల జలాశయంలో తగినంత నీరు లేని కారణంగా కలువాయి మండలంలో చెరువులు, కాలువల కింద ఆయకట్టు రైతులు కేవలం వర్షాధార పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వి. ప్రతాప్ తెలిపారు. కలువాయి వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం గ్రామ వ్యవసాయ సహాయకులతో సమీక్ష నిర్వహించారు.

నీటి మునక నుంచి బయటపడిన వరినాట్లు


వర్షపు నీటి నుంచి బయట పడిన వరినాట్లు

వాకాడు: గత వారం రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు నాటిన వరినాట్లు నీట మునిగాయి. మండలంలో 8.5 వేల ఎకరాల్లో రైతులు వరినాట్లు వేయగా అందులో 2.5 వేల ఎకరాల్లో వరినాట్లు నీటి మునిగిపోయాయి. దీంతో రైతులు నీట మునక నుంచి వరినాట్లను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడినప్పటికీ ఫలితం లేకపోయింది. నాటిన నాట్లు నీటిలో పాచిపోవడంతో రైతులు దిగాలు చెందారు. ఎట్టకేలకు శనివారం వరుణ దేవుడు శాంతించడంతో నీట మునిగిన వరి నాట్లు బయటపడ్డాయి. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

పశువైద్యాధికారిపై విచారణ


శేఖర్‌ను విచారిస్తున్న జిల్లా పశువైద్యాధికారులు

వెంకటగిరిరూరల్: మండలంలోని యాతలూరు పశువైద్యాధికారి బి.శేఖర్‌పై వచ్చిన ఆరోపణలకు తిరుపతి నుంచి డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ అధికారి ఉమామహేశ్వరి, జీఎంఓ శ్రీరాములు శనివారం యాతలూరు పశువైద్యశాల వద్దకు వెళ్లి శేఖర్‌ను విచారించారు. ఈనెల 15న నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో యాతలూరు గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు పశువైద్యాధికారి శేఖర్‌పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ నిమిత్తం జిల్లా పశువైద్యాధికారులు యాతలూరు పశువైద్యశాలకు వెళ్లారు. అక్కడ శేఖర్‌ను, పాడి రైతులను విచారించారు. విచారణలో పశువైద్యులు శేఖర్ జిల్లా అధికారుల ముందే గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు, పశువైద్యాధికారి మధ్య కొంతసేపు వాదోపవాదాలు జరిగాయి.

అన్నదాతకు భరోసా

- రూ.36 కోట్లతో మినీ రిజర్వాయర్‌గా చెంబేడు చెరువు


చెంబేడు చెరువు

పెళ్లకూరు: అహర్నిశలు కష్టపడి సేద్యం చేసే అన్నదాతలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో జగన్ సర్కార్ రైతురాజ్యం కోసం చెరువులు, కాలువలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిచేస్తున్నారు. ఈక్రమంలో చెంబేడు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.36 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వ్యవసాయం పండుగలా సాగు చేసుకునే అవకాశం లభించింది. మండలంలోని 24 పంచాయతీల్లోని 67మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద ప్రతిఏటా వరి 5,750 హెక్టార్లు, వేరుశనగ, 1,340 హెక్టార్లు, మినుము 170హెక్టార్లు, పెసర 1,050 హెక్టార్లు, కూరగాయలు 1,270 హెక్టార్లు సాగు చేస్తారు. అయితే 90శాతానికి పైగా చెరువులపై వ్యవసాయం ఆధారపడి ఉంది. వీటిలో చెంబేడు చెరువు 832.40 ఎకరాలు విస్తీర్ణం, మూడు కలుజులు, ఏడు తూములు కలిగి 4వేల ఎకరాలకు పైగా ఆయకట్టుతో మండలంలో అత్యంత పెద్దది. రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం వల్ల ఏడు గ్రామాలకు తాగునీరు, 11 చెరువులకు సాగునీరు పుష్కలంగా చేరుతుంది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇక్కడి రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో చెంబేడు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపారు. దీని వల్ల చెంబేడు, చెన్నప్పనాయుడుపేట, అర్ధమాల, ఆర్లపాడు, చిల్లకూరు, శిరసనంబేడు, నందిమాల, మోదుగులపాళెం, బంగారంపేట, ఎర్రగుంట గ్రామాల్లోని చెరువులకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. దీంతో 18వేల ఎకరాలకు పైగా సాగునీరుతో పాటు ఏడు గ్రామాలకు తాగునీరు కూడా అందుబాటులో ఉంటుంది. రైతుల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే సంజీవయ్య, అప్పటి జలవనరులశాఖ మంత్రి పోలుబోయిన అనీల్‌కుమార్‌యాదవ్ చొరవతో చెంబేడు చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు అంచనాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు.

ప్రజాసంకల్పయాత్ర హామీ మేరకు..

ప్రజాసంకల్పయాత్రలో భాగంగా 2018, జనవరి 23న పెళ్లకూరు విచ్చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడి రైతుల కష్టాలను నేరుగా తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెంబేడు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.36 కోట్లు మంజూరు చేయడంపై ఇక్కడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాగు, తాగునీటి కష్టాలు ఉండవు



ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చొరవతో చెంబేడు చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. భవిష్యత్తులో సాగు, తాగునీటి సమస్యలు ఉండవు. రైతులంతా సంతోషంగా వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటారు.

– మస్తాన్‌రెడ్డి, చెంబేడు

వ్యవసాయ భూములు సస్యశ్యామలం:



చెంబేడు చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం వల్ల మండలంలోని ఏడు గ్రామాల్లోని వ్యవసాయ భూములన్నీ సస్యశ్యామలంగా మారుతాయి. చెంబేడు పరిసర గ్రామాల్లోని 11చెరువుల్లో పుష్కలంగా సాగునీరు చేరడం వల్ల ప్రతి ఏటా రెండు, మూడు పంటలు సాగు చేసుకొనే అవకాశం ఉంటుంది.

– కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్

మెట్ట భూములకు మహర్దశ



చెంబేడు చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం వల్ల గ్రామంతో పాటు అర్ధమాల, ఆర్లపాడు, నందిమాల, యర్రగుంట, మోదుగులపాళెం గ్రామాల్లోని మెట్ట భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. దీంతో ఏడాదికి రెండు పంటలు సాగు చేసుకొనే అవకాశం కలుగుతుంది. – మునిరాజా, చెంబేడు

దశాబ్దాల కల నెరవేరుతుంది



కిలివేటి సంజీవయ్య చెంబేడు చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు కృషిచేయడంతో ఆ ప్రాంత రైతులంతా రుణపడి ఉన్నాం. త్వరలో దశాబ్దాల కల నెరవేరబోతుంది. చెంబేడుతో పాటు పరిసర గ్రామాల్లోని రైతులకు సాగునీటి ఇబ్బందులు ఉండవు.

– బిల్లపు రవిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు

చాలా సంతోషంగా ఉంది



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతన్న రాజ్యం నెలకొల్పుతున్నారు. రైతు భరోసాతో ప్రతి రైతుకు పెట్టుబడినిధి అందిస్తున్నారు. చెంబేడు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి 11 చెరువులకు సాగునీరు అందించి మరో 15వేల హెక్టార్లు వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేసుకొనే అవకాశం కల్పించడం సంతోషంగా ఉంది.

– ఒబ్బు వెంకటరత్నం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్

ప్రజాభిప్రాయాన్ని అమలు చేయాలి

- ఆర్డీఓ మలోల
- మైనింగ్‌పై ప్రజాభిప్రాయం


మాట్లాడుతున్న ఆర్డీఓ మలోల

సైదాపురం: ప్రజాభిప్రాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత మైనింగ్ యాజమానులపైనే ఉందని నెల్లూరు ఆర్డీఓ మలోల అన్నారు. పెరుమాళ్లపాడులో శనివారం షేక్ హబీబ్ బాషా మినరల్స్ ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఊటుకూరు గ్రామంలో సర్వే నంబర్ 359పీలో 13.947 హెక్టార్లు, తురిమెర్ల గ్రామంలో సర్వే నంబర్ 446లో 2.909 హెక్టార్లు, సర్వే నంబర్ 460లో 2.651 హెక్టార్లు, సర్వే నంబర్461లో 2.054 హెక్టార్లు కలిపి మొత్తంగా ఈరెండు గ్రామాల్లో 21.598 హెక్టార్లలో మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేందుకు పర్యావరణం అనుమతి కోసం ఈ ప్రజాభిప్రాయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్విరాన్‌మెంట్ అధికారి రాజశేఖర్, ఆర్ఐ అశ్వర్థనారాయణ, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

క్వారీ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ

రాపూరు: రామిరెడ్డిపల్లి సమీపంలోని క్వారీ లైసెన్స్ రెన్యూవల్‌పై శనివారం నెల్లూరు ఆర్డీఓ మలోల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేవకరణ నిర్వహించారు. ఆర్డీఓ మలోల మాట్లాడుతూ క్వారీ రెన్యూవల్ కోసం నిర్వాహకులు దరఖాస్తు చేసుకున్నారని అందువల్ల క్వారీ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల అభిప్రాయసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో రామిరెడ్డిపల్లి గ్రామస్తులు తమ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేశారు. పర్యావరణ శాఖ ఈఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

నేషనల్ ఫౌండేషన్‌కు విరాళం


సేకరించిన విరాళాలతో ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కలువాయి: నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని వారోత్సవాలలో భాగంగా శనివారం ఫ్లాగ్ డేను పురస్కరించుకుని కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు సేకరించిన విరాళం రూ. 17,562 ఫౌండేషన్‌కు చెక్కు రూపంలో అందజేసినట్లు అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి జి.పెంచలపుల్లయ్య తెలిపారు. 24వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ సునీల్‌కుమార్ ద్వారా చెక్కును ఫౌండేషన్‌కు అందించారు. విరాళాలను అనాథ పిల్లల సంక్షేమం కోసం సేకరించినట్లు వివరించారు. విరాళాల సేకరణకు సహకరించిన హెచ్ఎం సయ్యద్ అబ్బాస్ అలీ, ఎన్‌సీసీ క్యాడెట్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

గూడూరురూరల్: గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు, అవార్డులు రావడం అభినందనీయమని సీనియర్ రొటేరియన్, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో శనివారం రోటరీ వెస్ట్ క్లబ్ అభినందన సభ నిర్వహించారు. బాంబే టూ గోవా క్రూజ్‌లో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో నూరుశాతం టీఆర్ఎఫ్ కాంట్రిబ్యూషన్ అవార్డు, నూరుశాతం మెంబర్ షిప్ గ్రోత్ అవార్డు, నూరుశాతం రిజిస్ట్రేషన్ విభాగాల్లో మొత్తం 9 అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.

లింగ వివక్ష చట్టరీత్యా నేరం


బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ

పెళ్లకూరు: సమాజంలో అందరూ సమానమని, లింగ వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, బాల్య వివాహాలు చేయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏరియా కో–ఆర్డినేటర్ మురళి, ఏపీఎం మునిరాజా, ఏఓ అన్నపూర్ణారావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు నిదర్శనం జగన్

సైదాపురం(వెంకటగిరి): సంక్షేమ పాలనకు నిదర్శనం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 12వ వార్డు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు పార్టీ జెండాను ఎగురవేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకునే దిశగా జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆ మేరకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషిచేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎస్.బాలయ్య, పూజారిలక్ష్మి, కౌన్సిలర్‌లు గోపాలకృష్ణ, కల్యాణి, వహిద, ప్రభావతి, నేతలు రొంటాల చిన్నా, సీహెచ్.మురళి, పి.శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

ఓజిలిలో..

ఓజిలి: గ్రద్దగుంట సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ నేతలు శనివారం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హర్‌నాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రజనీకాంత్, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సర్పంచ్‌లు రమణమ్మ, ఖాదర్‌బాషా, నేతలు వెంకటప్రసాద్, సుధాకర్, ప్రసాద్, రంగయ్య, ఈఓపీఆర్డీ మోహన్, పంచాయతీ కార్యదర్శులు రేణుక, కల్యాణి పాల్గొన్నారు.


గ్రద్దగుంటలో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ

జగనన్న పాలన ఆదర్శం

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శమని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. శనివారం కోట–2 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ నాయకులతో కలిసి బజారువీధిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చారని మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఎన్‌సీఆర్ నగర్ వద్ద వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే వర్షపు నీటిని తొలగించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, మొబీన్, గురుస్వామి, ప్రసాద్, సర్పంచ్ వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి


స్థానికులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

–నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: ప్రజలు, అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 7వ వార్డు కోళ్లఫారం కాలనీలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గడప గడపలో ఆయనకు అపూర్వస్వాగతం లభించింది. నేదురుమల్లి గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారన్నారు. జగనన్న పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో సమష్టిగా కృషి చేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

రామాలయం నిర్మాణానికి చర్యలు..

7వ వార్డు కోళ్లఫారం ప్రాంతంలో వివాదాస్పదంగా మారి ఆగిపోయిన శ్రీరామాలయ ఆలయం నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నేదురుమల్లికి స్థానికులు రామాలయం నిర్మాణానికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికులు అంతా సమన్వయంతో ముందుకొస్తే ఆలయ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పూజారి లక్ష్మి, కందాటి కల్యాణి, ప్రభావతి, వహిద, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బి.మల్లిరెడ్డి, బి భాస్కర్, జయకర్, మంగళపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి సహకారం


ఆనంద్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

చిల్లకూరు: కలవకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కల్యాణ మండపం నిర్మించేలా టీటీడీ అధికారులతో మాట్లాడి తన వంతు సహకారం అందిస్తామని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. కలవకొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కందలి ఆనంద్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఆనంద్ కుటుంబసభ్యులను శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం వద్ద కల్యాణ మండపం కావాలని ఆనంద్ కోరే వారని ఆయన కోరిక మేరకు టీటీడీ ద్వారా కల్యాణ మండపం నిర్మించేలా కృషిచేస్తామని అన్నారు. అందుకు తగిన విధంగాగా టీటీడీకి సిఫార్సు లేఖను అందించారు. అనంతరం ఆనంద్ కుటుంబసభ్యులను పరామర్శించి ఆనంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ శీనయ్య, వైఎస్సార్‌సీపీ నేతలు జానకిరామిరెడ్డి, బాలక్రిష్టారెడ్డి, సర్పంచ్ సుభాషిణి, నాయకులు ఉడతా శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నల్లయ్య పాల్గొన్నారు.

పరామర్శ

కోట: కోట ఉపసర్పంచ్ గాది భాస్కర్‌ను శనివారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పరామర్శించారు. భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఆడుదాం ఆంధ్రాపై శిక్షణ


క్రీడా పోటీల్లో వలంటీర్లు, కార్యదర్శులు

తడ: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల నిర్వహణపై మండలంలోని 16 సచివాలయాల్లోని వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులకు వ్యాయామ ఉపాధ్యాయులు శనివారం శిక్షణ ఇచ్చారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన క్రీడా పోటీల శిక్షణను మండల కో–ఆర్డినేటర్ పీడీ సునీత, ఎంపీడీఓ ఆమోసుబాబు, ఎంఈఓ మల్లికార్జున ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే క్రమంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో 15సంవత్సరాల పైబడి ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని తెలిపారు. తడ బాలుర, బాలికల పాఠశాలల హెచ్ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ రజనీకాంత్

ఓజిలి: మహిళలు, బాలికలపై జరిగే దాడులను అరికట్టేలా ప్రభుత్వం దిశా చట్టాన్ని అమలుచేస్తోందని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండల శ్రీశక్తిభవనంలో లింగవివక్షకు వ్యతిరేకంగా కార్యాచరణ ప్రణాళిక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. డీటీ సాయిప్రియాంక, ఏపీఎంలు నిర్మలమ్మ, ఉషారాణి, సూపరింటెండెంట్ ప్రసన్న పాల్గొన్నారు.

హద్దులు చూపడంపై హర్షం


జేసీబీతో తవ్వకాలు చేపడుతున్న రైతులు

చిల్లకూరు: ఎర్రగుంటకు సాగు నీరు అందించే ఒరవ కాలువకు హద్దులను రెవెన్యూ అధికారులు చూపించడంతో రైతులు హర్షం వక్తం చేశారు. నాంచారమ్మపేట, పెంటపాడు ప్రాంతాల్లోని రెండు చిన్న పాటి చెరువులకు అనుబంధంగా ఒరవ కాలువ ఉంది. అయితే ఇటీవల కొంత మంది ఆ కాలువను ఆక్రమించుకోవడంతో ఎర్రగుంట పూర్తి స్థాయిలో నీటితో నిండక దాని కింద సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులందరూ రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించి హద్దులు వేయాలని కోరారు. ఈ క్రమంలో మండల సర్వేయర్ రామ్‌కుమార్, వీఆర్‌ఓ రమణయ్య రైతుల సమక్షంలో హద్దులు వేశారు. దీంతో రైతులు కూడా యంత్రాల సాయంతో కాలువ తవ్వకాల పనులను పూర్తి చేసుకునేందుకు సిద్ధమయ్యారు.

కమనీయం.. కల్యాణం


స్వామి అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవిల కల్యాణం, ఊంజల్‌సేవ అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 4 గంటలకు అభిషేకం, 5 గంటలకు సుప్రభాతం, 6గంటలకు పూలంగిసేవ నిర్వహించారు. 10 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్య కల్యాణ మండపంలో కొలువుదీర్చి వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఊంజల్‌సేవ నిర్వహించారు.